మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 పేజీలు 8



# జోరుగా హుషారుగా

- ఎన్నికలకు సిద్ధమౌతున్న రాజకీయ పార్టీలు
- కాంగ్రెస్‌లో ఆశావాహుల సంఖ్య రెట్టింపు
- బిజెపిలో పోటాపోటీ యత్నాలు
- టిఆర్‌యస్‌లో నిశబ్ధం
- ఉన్న ఎంపి కూడా పార్టీ మారుతారా?

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికలవేళ వివిధ రాజకీయ పక్షాల్లో సందడి కన్పిస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు రెండు పార్లమెంట్ స్థానాలను చేజిక్కించుకొనేందుకు ఎవరికి వారు నువ్వానేనా అనే రీతిలో పోటీ పడుతున్నారు. బిఆర్‌యస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలపై నోరు విప్పడం లేదు. కనీసం ఈ పార్టీ తరపున మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ స్థాన నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల పేరు కూడా కనీసం తెరపైకి రాకపోవడంతో టిఆర్‌యస్‌లో నిశబ్ధం చోటుచేసుకుంది. టిఆర్‌యస్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి కూడా ఎన్నికలలోపే పార్టీ మారుతారా? అనే ప్రచారం సాగుతుంది. శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమారుడు మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో మహబూబ్‌నగర్ నుండి జీవన్‌రెడ్డే పోటీచేస్తారు అని పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే బాబాయ్ అబ్బాయికి వెన్నుదన్నుగా నిలిచేది ఖాయం అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాంగ్రెస్‌లో మహబూబ్‌నగర్ నుండి ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశిచంద్‌రెడ్డి పార్లమెంట్ పరిధిలో న్యాయ యాత్ర పేరిట కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నారాయణపేట, మక్తల్, దేవరకద్ర జడ్చర్ల నియోజకవర్గాల్లో యాత్రలు ముగిసాయి. రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ వంశీచంద్ యాత్రలు సాగిస్తున్నారు. చల్లాతో పాటు మన్నె జీవన్‌రెడ్డి, ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డిలు కూడా ఎంపిగా పోటీ చేస్తారని ప్రచారం వస్తుంది. ఇదే బిజెపి విషయానికి వస్తే ఇక్కడ కూడా పార్టీ నాయకులు డికె అరుణ, జితేందర్ రెడ్డి, శాంతికుమార్‌లు పట్టు విడవకుండా టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. బిఆర్‌యస్ తరపున మొన్నటివరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు డా॥ లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ల పేర్లు వినిపించిన వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్‌యస్ అభ్యర్థి ఎవరో అని చర్చ జరుగుతుంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం విషయానికి వస్తే అక్కడ కాంగ్రెస్‌లో ఆశావాహుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి డా॥ మల్లురవి, మాజీ ఎంపి డా॥ మంద జగన్నాథం, మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, డా॥ అబ్రహం పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వు చేయబడిన కారణంగా బిజెపి తరపున బంగారు శృతి పేరు ఒక్కటే వినిపిస్తుంది. బిఆర్‌యస్ విషయానికి వస్తే అక్కడ కూడా ఎంపి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవ్వరి పేరు కూడా ప్రచారంలో లేకపోవడంతో టిఆర్‌యస్ కార్యకర్తలు ఢీలా పడ్డారు. మొత్తనికి పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి పోటీచేస్తారు, ఎవరు ఎవరు పోటీచేస్తారు, గెలిచేది ఎవరు అనే ఆసక్తి అంతటా నెలకొంది.

## పాలమూరు నుంచే బిజెపి ఎన్నికల

# శంఖారావం




- నేడు పేట జిల్లాలో విజయ సంకల్పయాత్ర
- హాజరు కానున్న కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, కిషన్ రెడ్డి
- పోటా పోటీగా ఆశావహుల యత్నాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఇప్పటిలాగే ఎన్నికల్లో సెంటిమెంట్ కొనసాగిస్తుంది. అసెంబ్లీ, లోక్‌సభ ఏ ఎన్నికలు జరిగినా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతూ వస్తుంది. అందులో భాగంగానే త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు కూడా ఇక్కడి నుండే సమరశంఖం పూరిస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గత 3 రోజులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలల్లో పాల్గొని బిజీగా ఉన్న ఈ ప్రాంతానికి చెందిన జాతీయ రాష్ట్ర నాయకులు నేడు నారాయణపేట జిల్లా నుండి ప్రారంభమైయ్యే విజయ సంకల్ప యాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తూన్నారు. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలే టార్గెట్‌గా బిజెపి రాజకీయ శక్తియుక్తులను ప్రదర్శిస్తుంది. అభ్యర్థుల ఎంపిక ప్రస్తుతానికి ప్రక్కన పెట్టి క్యాడర్‌ను ఎన్నికలకు సిద్ధంచేసే పనిలో ఉంది. ఈ నెల 20వ తేదీ నుండి మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణ మండలం నదీ పరివాహక ప్రాంతం నుండి విజయ సంకల్ప యాత్ర ప్రారంభం కానుంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ లోక్‌సభ

మిగతా 2లో

# అబద్ధాలు మాట్లాడడం కాదు...!

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టండి
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హయాంలోనే నియోజవర్గంలో ఎంతో అభివృద్ధి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే బాలానగర్ నుండి గంగాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం జీవో జారీ అయింది..!
- మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై అబండాలు మోపడం సరికాదు
- జడ్చర్ల నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి
- టిజిసిసి మాజీ చైర్మన్ వాల్యా నాయక్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజా పాలనకు ఆరు గ్యారంటీలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోకుండా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పై లేనిపోనీ అబాండాలు మోపడం సరికాదని, వాస్తవాలు వివరించే ప్రయత్నం చేసి అభివృద్ధి పై దృష్టి పెడితే ఇంకా బాగుంటుందని టిజిసిసి మాజీ చైర్మన్ రామావత్ వాల్యా నాయక్

మిగతా 2లో

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**వంగూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన 89 కళ్యాణ లక్ష్మి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఎన్నికల్లోని మేనిఫెస్టో ప్రకారం మొదటగా రెండు హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినట్లు తెలిపారు. త్వరలో మరో రెండు హామీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500కి గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో సమస్యలను అడిగే పరిస్థితి లేకున్నదని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలనీ వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి జూనియర్ అసిస్టెంట్ సంతోష్ ఎంపీటీసీ రమేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండిత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# పరీక్షలకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈనెల 28 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను, మార్చి 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28 నుండి మార్చి 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉంటాయని, మార్చి 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.సరిపడా బెంచీలు, సిసి కెమెరాలు, తాగు నీరు, విద్యుత్, లైట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచటం, పరిసరాలు పరిశుభ్రంగా చేయించుకోవటం, ప్రథమ చికిత్స వంటి అన్ని మౌలిక వసతులు ఉండాలని ఆదేశించారు. ప్రశ్న పత్రాల కస్టడీ సెక్యూరిటీ రూమ్, ఉదయం నిబంధనల మేరకు ప్రశ్న పత్రాల తరలింపు, సిసి కెమెరాల ముందు మాత్రమే ప్రశ్న పత్రాలు తెరవడం వంటి జాగ్రత్తలు ముందస్తు గా చేపట్టాలని సూచించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్ లు మూసి ఉంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
20 ఫిబ్రవరి 2024

## శంఖారావం

(మొదటిపేజీ తరువాయి)

పరిధిలో 21 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో యాత్ర కొనసాగుతుంది. విజయ సంకల్ప యాత్రను ప్రారంభించేందుకు మంగళవారం కేంద్ర మంత్రులు స్మృతి ఇరాని, కిషన్ రెడ్డిలు హాజరు కానున్నారు. అదేవిధంగా జాతీయ రాష్ట్రస్థాయి ప్రముఖ నాయకులు కూడా పాల్గొంటున్నారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితేందర్ రెడ్డి, పార్టీ రాష్ట్రా కోశాధికారి బండారి శాంతి కుమార్ తదితరులు విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేసేందుకు కోసం ప్రయత్నిస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుండి పైన పేర్కొన్న ముగ్గురు నేతలు ఆసక్తి చూపిస్తూ పోటీకి సై అంటున్నందున ఆశావాహులు యత్నాలు ఎవరికి వారు తీవ్రంగా చేస్తున్నారు. టికెట్ ఎవరికి వచ్చిన బిజెపి అభ్యర్థికి బలపరుస్తామని చెప్తున్నారు. అయితే గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన డికె అరుణ, ఎంపిగా పనిచేసిన జితేందర్ రెడ్డిలు ఈ సారి లోక్‌సభ బరిలో పోటీచేయకుండా మూడు పర్యాయాలు టికెట్ దక్కినట్లే దక్కి తీవ్రంగా నష్టపోయిన బిసి అభ్యర్థి శాంతికుమార్‌కు బలపరచాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రా స్థాయిలో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే బిజెపి తరపున బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిన విషయాన్నే ఈ సందర్భంగా బిసి నేతలు గుర్తు చేస్తున్నారు. అయితే మహబూబ్‌నగర్‌లో బిసి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు అధికంగా ఉన్నందున బిసి అభ్యర్థికి టికెట్ ఇస్తే కమలం విజయం ఖాయం అని పలువురు అంటున్నారు. ఏది ఏమైన విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రుల ఎదుట వ్యక్తిగత బలాన్ని ప్రదర్శించనున్నారు. పార్టీ క్యాడర్ కూడా ముచ్చటగా మూడోసారి మోడి సర్కార్ కేంద్రంలో రావాలని కోరుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు మోడీ చరిష్మ పనిచేస్తుందని వారు విశ్వసిస్తున్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఇటు నారాయణపేట, అటు మహబూబ్‌నగర్ జిల్లాల్లో బిజెపి శ్రేణులు సోమవారం పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

## అబద్ధాలు మాట్లాడడం కాదు...!

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచించారు. సోమవారం ఈమేరకు బాలనగర్ మండల పరిధిలోని పెద్దపల్లి చౌరస్తాలో వైస్ ఎంపీ వెంకటాచారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాల్యా నాయక్ మాట్లాడారు. బాలానగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు సుమారు 28 కిలోమీటర్ల డబల్ రోడ్డు సాంక్షన్ చేయించిందే అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన జీవో కాపీని సైతం మీడియాకు విడుదల చేశారు. ఇప్పుడేదో కాంగ్రెస్ ప్రభుత్వములో ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంజూరు చేయించినట్లు అబద్ధాలు చెబుతున్నారని.. అది నిజంగా ఉంటే అఫీషియల్ గా జీవో ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా అభివృద్ధే ఏకైక ఎజెండాగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పని చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, 6 గ్యారంటీలు తదితర పథకాలు అమలు చేస్తామని చెప్పి తీరా మూడు నెలలు కావస్తున్న వాటి ఊసే లేకపోవడం విడ్డూరమన్నారు. ఎటు తిరిగి గత ప్రభుత్వాన్ని, గత ఎమ్మెల్యేలను బధలాం చేసే విధంగా మాట్లాడడమే అనిరుద్ రెడ్డికి సరిపోయిందని, ఒక ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో చెప్పడం లేదని దుయ్యబట్టారు. 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయితది అనుకుంటే గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. ఉదయం రాత్రి అన్న తేడా లేకుండా గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, దీంతో రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలపై గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలపై ఆరోపణలు మాని అభివృద్ధిపై దృష్టి పెడితే అందరు సహకరిస్తారని అనవసరమైనటువంటి రాజకీయ లబ్ధి కోసం అభాండాలు వేయడం ఇకనైనా మానుకోవాలని వాల్యా నాయక్ హితువు పలికారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలానగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు వెంకట్ రాములు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్, తాజా మాజీ సర్పంచులు తిరుపతి నాయక్, గోపి నాయక్, గణేష్ గౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ధర్మాపూర్ గ్రామంలో 5 లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లపై చర్యలు - కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి ఆయా ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్,, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కె సీతారామారావు, ఈఆర్వోలతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న దృష్ట్యా,ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది వివరాలు అప్డేట్ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు నియమించే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు,భద్రతా ఏర్పాట్లు,పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు,ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ,రవాణా సౌకర్యాలు,తదితరాలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఓటర్ల తుది జాబితా వచ్చినప్పటికీ డబల్ ఓటర్లు మరణించిన వారి ఓటర్ల తొలగింపు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా రూపకల్పన నూతన పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 –19 సంవత్సరాల ఓటర్ల ఓటర్ల నమోదుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోలింగ్ కేంద్ర ప్రాంతం నుండి రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉన్న ఓటర్లకు సహాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను విరివిగా నిర్వహించి నూతన యువ ఓటర్లను నమోదు ప్రక్రియను పెంచాలన్నారు. నాగర్ కర్నూల జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిబ్బంది శిక్షణ తదితర అంశాలపై దృష్టి సారించినట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి - కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఒక నమ్మకంతో ఫిర్యాదుదారులు వస్తారని వారి నమ్మకాలను నిలబెట్టే విధంగా జిల్లా అధికారులు అందరూ విధిగా పాల్గొని తమ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం ఉదయం ఐ డి ఓ సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్ నగేష్ తో కలిసి స్వీకరించారు. వచ్చిన ప్రజావాణి అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. నేడు మొత్తం 51 ప్రజావాణి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి హాజరు కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీన స్థానిక సురవరం ప్రతాప రెడ్డి టౌన్ హాల్లో ప్రేరణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులు అందరూ ప్రేరణ తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్ నగేష్, ఆర్ డి ఓ పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తి ప్రధాత - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ స్ఫూర్తి ప్రధాత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బండమీద పల్లి లోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్యమైన కుటుంబం లో జన్మించినప్పటికీ తల్లికి ఇచ్చిన మాట కోసం, మహా చక్రవర్తి గా ఎదిగి ఎందరికో ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా నిలిచారు అని, ఆయన అడుగుజాడల్లో మనం నడవాలని ఆయన చెప్పారు. విప్లవ కారులకు, స్వాతంత్ర్య సమర యోధులకు, నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రధాత అని ఆయన చెప్పారు. అలాంటి మహనీయుని చరిత్ర రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది శివాజీ జయంతి వరకు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం అని మీరందరూ ఈ గొప్పని కార్యక్రమంలో భాగం కావాలని ఆయన చెప్పారు. ఈ ఛత్రపతి శివాజీ శోభ యాత్ర ను విజయవంతంగా నిర్వహించాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని, అంబులెన్స్ కు దారి ఇవ్వాలని, సూచించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్, మరియు యువత ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ శోభాయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , రాష్ట్ర బిజెపి కోశాధికారి శాంతి కుమార్, కౌన్సిలర్ లక్ష్మిదేవి యాదగిరి గౌడ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు చంద్రయ్య, మద్దియాది రెడ్డి, వసంత వెంకటేష్, మాజీ కౌన్సిలర్ లింగమయ్య యాదవ్, బాందేకర్ విశ్వనాథ్, గోవింద్ యాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప బండారు ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు : దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలోని సంత బజార్ వద్ద బీరప్ప బండారు ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు కాంగ్రెస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాజుల ఆశిరెడ్డి, బీజేపీ నేత బి.కొండయ్య, ఇతర పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం బండారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ప్రధానమైన బీరప్ప బండారు సందర్భంగా ఆదివారం రాత్రి నుంచే ఆలయ పరిసరాల్లో మాదాసికుర్వ సభ్యులు చేరుకుని, సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకుని, బండారు చల్లుకున్నారు. బండారు అత్యంత పవిత్రమైనదని, అన్ని సమస్యలను గట్టెక్కిస్తుందని ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. ఆలయ పరిసరాల్లోనే కాకుండా చుట్టుపక్కల, కాలేజీ గ్రౌండ్ లో సైతం పెద్ద ఎత్తున భక్తులు తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసుకుని, బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ల వెంకటేష్, కట్టా సురేశ్ గుప్తా,రవి కుమార్, కావలి తాయప్ప, కల్లూరి గోవర్ధన్, యన్.బి నాయుడు, మాదాసికుర్వ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టిపరిస్థితుల్లో చిట్టీలు, మాల్ ప్రాక్టీస్ నడవటానికి వీలు లేదన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం పై బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు వనపర్తి జిల్లాలో మొదటి సంవత్సరం 6576 మంది విద్యార్థులు, 5881 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెరసి 12,457 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు 6906 మంది రెగ్యులర్ విద్యార్థులు, 63 మంది ప్రైవేట్ విద్యార్థులు ఈసారి పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చెకింగ్ పకడ్బందీగా చేయటం, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పరీక్షలు జరుగుచున్నందున తాగునీరు, ప్రథమ చికిత్సలో సరిపడా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో మచ్చేందర్ ను సోమవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్, నాయకులు పట్లోల్ల గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, నసీర్ బేగ్, శ్రీధర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వనపర్తి రమణ, విక్రమ్ రెడ్డి, బుగ్గయ్య, మిల్క్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## మద్దూరు నూతన తహశీల్దార్ మహేష్ గౌడ్



**మద్దూరు మేజర్‌న్యూస్:** మండలనూతన తహశీల్దార్‌గా మహేష్ గౌడ్ సోమవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు, ఇక్కడున్న తాహసిల్దార్ జయరాములు దామర గిద్ద మండలానికి బదిలీ చేశారు, మహేష్ గౌడ్ గతంలో తాండూర్ అర్డీఓ కార్యాలయంలో డిఎఒగా పనిచేశారు, సందర్భంగా తహశీల్దర్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ భూసంబందిత సమస్యల విషయంలో రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## పంచయతి కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణును గ్రామ ఉప సర్పంచ్ నర్సింహులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గజలప్ప గ్రామ పంచాయితీ వర్కర్స్ మనిక్యప్ప తదితరులు సోమవారం శాలువ కప్పి పులా దండతో సన్మానించారు అదేవిధంగా నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి హన్మంతు నాయక్ ను సాదరంగా అహ్వానించారు.

## ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో క్రీడా మహోత్సవం




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మరియు క్రీడలు మరియు సాంస్కృతిక కమిటీ మెంబర్స్ చేతులమీదుగా సోమవారం క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థులలో క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రేరణ కలిగే విధంగా స్పోర్ట్స్ మరియు గేమ్స్ వివిధ భౌతిక మరియు యు యుహాత్మక సవాళ్లు సహా చురుకైన శారీరక కార్యకలాపాలు సంబంధం కలిగి ఉంటాయి రాష్ట్ర ,జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో మా కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇంకా రాబోయే రోజుల్లో చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ప్రేరణ కలిగే విధంగా విద్యార్థులను తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటగా కళాశాల స్థాయిలో తర్వాత జిల్లా స్థాయిలో ఆ తర్వాత క్లస్టర్ స్థాయిలో వివిధ రకాల క్రీడలను ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్ అనే పేరుతో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## బీరప్ప స్వామి పూజ మహోత్సవ కార్యక్రమాలు



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలంలో బీరప్ప స్వామి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైసమ్మ మారు పూజా కార్యక్రమం మరియు బీరప్ప బజారు పటం వేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, మహిళలు అధిక సంఖ్యను పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితులకు 98,69 జీవోల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని, నష్టపరిహారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రాజెక్టులో నిర్వాసితులైన వారికి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ధరణి భూ సమస్యలు పరిష్కరించాలని, రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించి, 24 గంటలు కరెంటు ఇవ్వాలని, గిరిజన, దళితులకు కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, లోన్స్ ఇవ్వాలని, 12% రిజర్వేషన్ కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అభయ హస్తం ద్వారా మహిళలకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని ఆయన అన్నారు. జిల్లాలో అనేక ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్డు దెబ్బతిన్నాయని, వెంటనే నిర్మాణం చేపట్టాలన్నారు. చిన్నంబాయి, వీపనగండ్ల మండలాల్లో వరి,ఉల్లి, మిర్చి పంటలు 12 వేల ఎకరాలు పూర్తిగా ఎండిపోయిన వాటికి నష్టపరిహారం చెల్లించాలని, జూరాల చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగాచర్యలు చేపట్టాలి : కలెక్టర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 28 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పరిశీలించి,ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ యొక్క సమస్యల పరిష్కారానికి మన మీద నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. నేడు వచ్చిన 28 ఫిర్యాదుల్లో 20 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా, పౌర సరఫరాల శాఖ, ఆరోగ్య శాఖ, పంచాయత్ రాజ్ శాఖ, విద్యుత్ శాఖ, మునిసిపాలిటీ, వ్యవసాయ శాఖకు,గిరిజన శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, జెడ్‌పిసిఈఓ దేవ సహాయం, డిఆర్‌డీఓపీడిఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధశాఖల జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పంపల్లిలో ప్రపంచ దేశాల నాణేల ప్రదర్శన

### - ప్రదర్శన ఏర్పాటు చేసిన విశ్రాంతి ఉద్యోగి నాగభూషణం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** చరిత్రకు సజీవ సాక్ష్యంగా పురాతన నాణేలు నిలుస్తాయని విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి నస్కంటి నాగభూషణం తెలిపారు. జర్మన్ జపాన్ ఇండోనేషియా పాకిస్తాన్ వంటి ప్రపంచ దేశాల నాణేలను తాను గత 15 ఏళ్లుగా సేకరించి పాఠశాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు నాగభూషణం తెలిపారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని అప్పంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అపూర్వ ప్రాచీన నాణేల ప్రదర్శనలతో పాటు సముద్రాల్లో దొరికే అరుదైన శంకులు, ముత్యాల గవ్వలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజుల కాలం నాటి అరుదైన నాణేలను ప్రదర్శనలు చూసి విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. గడిచిన చారిత్రకు సాక్షాలను నేటి తరానికి చూపిస్తూ, అవగాహన కల్పిస్తున్నా విశ్రాంత ఉద్యోగి నస్కంటి నాగభూషణం కృషి అభినందన నియమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ అన్నారు. పదవి విరమణ చేసిన ఉద్యోగి ఎంతో శ్రమ కోరుస్తూ, ప్రపంచ దేశాల నాణేలను ప్రదర్శించి, విద్యార్థులకు విలువైన చారిత్రక సమాచారాన్ని అందించారని హెచ్‌ఎం అన్నారు. ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగి నాగభూషణంను పాఠశాల ఉపాధ్యాబృందం, గ్రామ ప్రజలు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సువర్ణ అశోక్ రెడ్డి, ఎంపిటిసి నెల్లి మనోహర్ రెడ్డి, మన్నెం గౌడ్, శాంతి రెడ్డి, భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తి గౌడ్, ఎల్లయ్య, శ్రీనివాసులు, ఆంజనేయులు, పద్మజ, అనురాధ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీలోగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి

### - జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉన్న తెల్లరేషన్ కార్డు ఆహార భద్రత కార్డుల ఈ%--% కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) చేయించుకునేందుకు ఈ నెల 29వ తేదీ వరకు ఉన్న గడువును సద్వినియోగం చేసుకొని, సంబంధిత రేషన్ డీలర్ల వద్ద ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు సంబంధించిన రేషన్ డీలర్ల వద్ద ప్రభుత్వం విధించిన గడువులోగా ఈకేవైసీ ని చేయించుకోకుంటే మార్చ్ మాసానికి సంబంధించిన రేషన్ బియ్యాన్ని నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 2,37,822 తెల్ల రేషన్ కార్డులకు గాను,7,50,269 మంది కుటుంబ సభ్యులు ఉండగా ఇప్పటివరకు 4,88,047 మంది ఈ%--%కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోగా ఇంకా 2,62,222 మంది ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉందని వారందరూ తప్పనిసరిగా ఈనెల 29వ తేదీ లోగా 100% ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల



**మూసాపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మూసాపేట మండలంలోని నందిపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి మూసాపేట మండల కేంద్రంలో నిర్మించుకున్నటువంటి నూతన గృహప్రవేశం వాస్తుపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అనంతరం మూసాపేట మండలం టిఆర్‌ఎస్ నాయకులు కలిసి పుట్టుపంచ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించరు. ఎంపీపీ కళావతి కొండల్, జడ్పిటిసి ఇంద్రయ్య సాగర్, టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, మండల వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, అచ్చాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, దాసరిపల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, జామిర్, బుగ్గన, పాల్గొన్నారు.

## పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సీతా రాములకళ్యాణం

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం,శ్రీ బీచుపల్లి పుణ్యక్షేత్రంలో కృష్ణా నది సమీపాన వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం లో తేదీ 21/02/2024 బుధవారం రోజున,పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణము అంగరంగ వైభోగంగా జరుగును కళ్యాణమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనందించ గలరని, కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అలాగే భక్తులందరికి. పాలకమండలి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ శ్రీ సురేంద్ర రాజు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘూరెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన కాగితాల సుభాష్ మృతి చెందాడు. వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ ఎమ్మెల్యే తూడి మేఘూరెడ్డికి సమాచారం ఇవ్వగా మృతుని కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, 25 వ వార్డు అధ్యక్షులు రఘు యాదవ్, శశాంక్ సాగర్, సూరి, తదితరులు కాగితాల సుభాష్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

## అయోధ్యకు బయలుదేరిన రామభక్తులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండలం నుంచి రామభక్తులు సోమవారం అయోధ్యకు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం లోని స్వామివారిని ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకుని బయలుదేరారు భజనలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు బయలుదేరారు ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి నారాయణ యాదవ్ అరవింద్ రెడ్డి తిరుపతిరెడ్డి వెంకటేష్ అశోక్ రెడ్డి తదితరులున్నారు.

## 21న కోస్గికు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - మండల పార్టీ అధ్యక్షులు గూళ్ళ నర్సింలు



**మద్దూరు మేజర్‌న్యూస్:** ఈనెల 21న కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలో నియోజకవర్గానికి సంబంధించిన అన్ని మండలాల అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రానున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మీడియా మిత్రులకు తెలిపారు మద్దూర్‌లో గురుకుల పాఠశాల కోసం గతంలో రేవంత్ రెడ్డి కొని ఇచ్చిన ఐదు ఎకరాల పొలంలో గురుకుల పాఠశాల భవనానికి,20 కోట్లతో మంజూరు చేశారన్నారు శంకుస్థాపన చేయనున్నట్టు వారు తెలిపారు ఆర్అండ్‌బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు, నారాయణపేట ఎత్తిపోతల పథకం అమలుతోపాటు మిగతా మండలాల అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడంగల్ నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు వీరేష్ గౌడ్, జంగం బాబు, పెద్ద మల్లు ,చిన్నమల్లు బిములు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ప్రముఖ సామాజికవేత్త



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో బడుగుల సతీష్ కుమార్ రెడ్డి అడ్వకేట్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జహంగీర్. ఈ కార్యక్రమంలో నంద్యాల మహిమూద్, నారాయణ, తాహెర్, భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు విశ్వద్యాలయం అభివృద్ధికి 100 కోట్లు మంజూరు

## - కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన పియు విసి ప్రో రాథోడ్

## - పాలమూరు విశ్వద్యాలయం చరిత్రలో ఫిబ్రవరి 19వ తేదీ సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయ యూనివర్సిటీలో పి యు విసి ప్రో ఎల్బీ లక్ష్మీ కాంత్ రాథోడ్ అధికార సిబ్బందితో పాత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. విసి లక్ష్మీకాంత్ రాథోడ్, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద బడుగు వర్గాల ఉన్నతి కోసం ఈ విశ్వవిద్యాలయం స్థాపించబడినది. స్థాపించిన నాటినుండి అంచెలంచెలుగా ఎదు గుతూ ఎన్నో మైలురాళ్ళను దాటింది. 2008 లో 1.72 కోట్ల బడ్జెట్తో మొదలైన విశ్వవిద్యాలయం, రాష్ట్ర విభజన అనంతరం నిధులు పెరిగి నేడు 10.91 కోట్ల బడ్జెట్కు చేరింది. విశ్వవిద్యాలయం ఏర్పడిన నాటి నుండి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. కాని నిధుల కోరతతో అనుకున్నంత అభివృద్ధి అనుకున్న సమయంలో జరగలేదు. ప్రతి సంవత్సరం విశ్వవిద్యాలయం నుండి కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వములకు అభివృద్ధి ప్రతిపాధనలను పంపించడం జరిగింది, ఇందులో భాగంగా కేంద్రం నుండి 2.5 కోట్లు ఒకసారి, 20 కోట్లు (రూసా 2.0 నిధులు) మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి 12 కోట్లు ఒకసారి, 90 లక్షలు ఒకసారి అభివృద్ధి నిధులు విడుదల చేయబడ్డాయి. ఈ నిధులతో, విశ్వవిద్యాలయం అంతర్గత నిధులతో కలిసి విశ్వవిద్యాలయం క్యాంపస్లో, పి.జి. సెంటర్లలో, అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్, హాస్టల్ భవనాలు, రోడ్లు, ఎక్సామినేషన్ బిల్డింగ్, స్పోర్ట్స్ మొదలగు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయటం 2023 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం ఉష (అంతకు ముందు ప్రధానమంత్రి ఉచ్చతల్ శిక్ష్యా అభియాన్) రూష (రాష్ట్రీయ ఉచ్చత్తర్ శిక్ష్యా అభియాన్) కు దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకొని ప్రతిపాధనలు పంపటం జరిగింది. ఈ విషయంలో పాలమూరు పథకం క్రింద కు 100 కోట్లు మరియు మౌళిక సదుపాయములకు 20 కోట్లు మంజూరు చేయటం జరిగింది. విశ్వవిద్యాలయ అవసరాలను గుర్తించి సర్వతోముఖాభివృద్ధి కొరకు 100 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పీఎం ఉష పథకం క్రింద పాలమూరు విశ్వవిద్యా లయంకు 100 కోట్లు మంజూరు చేశారనడానికి, అనందం వ్యక్తం చేస్తున్నానని విశ్వవిద్యాలయ ఉపకుల పతి పొ?. లక్ష్మీకాంత్ రాథోడ్ తెలిపారు. ఇందుకోసం కృషి చేసిన విశ్వవిద్యాలయ అధికారులందరికి, టీచింగ్, నాన్టీచింగ్ సిబ్బందికి, విద్యార్థులకు ఆయన శుభాభినందలను తెలియజేశారు. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యేందుకు రాష్ట్రం నుండి విశ్వవిద్యాలయం ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ సెక్రెటరీ కి, రాష్ట్ర పీఎం ఉష కోఆర్డినేటర్ మరియు వారి సిబ్బందికి, కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి, మన్నె శ్రీనివాస్ రెడ్డి, డీకే అరుణ, టిఎస్ సిహెచ్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వెంకటరమణ, మహమూద్, సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్వర్లకు ధన్యవాదాలు తెలిపారు .కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ రిజిస్టర్ ఓ ఎస్ డి మధుసూదన్ రెడ్డి పియు విసి ప్రొఫెసర్ లక్ష్మీకాంత రాథోడ్ పాలగిన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ పై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 0-5 సంవత్సరాల వయస్సు గల ఏ ఒక్క పిల్లవాడు పల్స్ పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండరాదని సూచించారు. 3వ తేదీన ఏదేని కారణం చేత పోలియో చుక్కలు వేసుకోకుంటే 4,5 తేదీలలో రెండు రోజులు ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. పోలియో చుక్కలు వేసిన పిల్లల చేతివేలిపై మార్కింగ్ సజావుగా చేయాలని అప్పుడే మిగిలిపోయిన వారిని సులువుగా గుర్తించవచ్చునన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం తో పనిచేసి వందశాతం వ్యాక్సినేషన్ జరిగే విధంగా చూడాలని అదేశించారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీ లు పల్స్ పోలియో కార్యక్రమంపై టామ్ టామ్ చేయించాలని సూచించారు. జిల్లాలో 54030 మంది 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించటం జరిగిందని, వీరందరికీ సరిపడా పోలియో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్ తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి - బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మూడోసారి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం సూర్య నేటీ దినపత్రిక తో మాట్లాడుతూ నేడు మంగళవారం నుండి కృష్ణ మండల కేంద్రంలోని పవిత్రమైన కృష్ణ నది కృష్ణమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు స్మృతి ఇరానీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, సినియార్ నాయకులు హాజరై విజయ సంకల్ప యాత్రను ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక ఎంపీ సీట్లు గెలిచే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు నరేంద్ర మోడీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను ప్రజలకు వివరించి కేంద్ర సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని తెలిపారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడోసారి మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలని కోరారు.కాబట్టి విజయ సంకల్ప యాత్ర ను కృష్ణా, మాగనూరు, మక్తల్ ,ఉట్కూర్ మీదుగా నారాయణపేటకు చేరుకుంటుందని కాబట్టి అధిక సంఖ్యలో సినియార్ నాయకులు , కార్యకర్తలు పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## విజయవంతమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఆంగ్ల డ్రామా పోటీలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి ఆంగ్ల డ్రామా పోటీలు విజయవంతమైనట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసింహారెడ్డి తెలిపారు.ఈ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ లకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ గ్రామాలను ప్రదర్శించగా అందులో అత్యుత్తమంగా ఎంపికై విజేతలుగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నారం మరియు కేజీబీవీ వనపర్తి టీంలకు జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయ ఫోరం అధ్యక్షులు కంచర్ల శివప్రసాద్ బహుమతులను అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి ,రమాదేవి వరలక్ష్మి , రామకృష్ణ రవీందర్, కృష్ణయ్య, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆంగ్ల భాష ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి ఘనంగా సన్మానం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల డిప్యూటీ తాసిల్దార్ శివరాజ్ బదిలీపై వెళ్లడంతో వారి ప్లేసులో దేవరకద్ర మండలానికి నూతన డిప్యూటీ.తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దీపికని దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి, జీకే ఆర్ ఫౌండేషన చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి దేవరకద్ర మండలానికి చెందిన పరిసర గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలపై స్పందించి ప్రజలకు తోడుగా అనునిత్యం ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రజలతో మమేకమై కలిసి పనిచేయాలని మంచి పేరు సంపాదించుకోవాలని ఉన్నత స్థానాలను అధిరోహించా లని కోరుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.అని వారు తెలిపారు. దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్.ఎర్ర గొల్ల కుమార్ గోపాల్ అజిలాపురం మాజీ సర్పంచ్ చిన్నయ్య సైబ శ్రీనివాస్ ఉప సర్పంచ్ మైబు ఒన్నడి రాజు అంకిల్ల రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## అతిగా పురుగుమందులు వాడరాదు

### - ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.భరత్ భూషణ్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** వరి మినుము ఆముదాల పంటలపై అతిగా పురుగుమందులు వాడరాదని పాలెం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ భూషణ్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అర్చన లు రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని చిన్నచింతకుంట, ముచ్చింతల, అప్పంపల్లి ,తిరుమలాపూర్ గ్రామాల్లో వరి, మినుము, ఆముదాల పంటలను వారు సందర్శించారు.వరిలో ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల జింకు లోపాన్ని గుర్తించటం జరిగింది దిని నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రా/ లీటర్ నీటిలో కలిపి వారానికి రెండుసార్లు, అదేవిధంగావరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు వారు సూచించారు.ఆముదంలో పొగాకు లద్దే పురుగు నివారణకు ఇమమెక్టిన్ బెంజోయెట్ 4 గ్రా / పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వీరు వెంట %ూజుూ%లు శ్రీజ, %దీ% సంతోష్, %ఎ% రాజేష్ లు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి : సుధాకర్ రెడ్డి



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రావాలని కేంద్ర మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా మద్దూరు మండలానికి చేరుకున్నారు బుధవారం అని తెలిపారు. ఏర్పాటు చేసే రోడ్ షోలో రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్నికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, నరేంద్రమోడీ అభిమానులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా నాగుల విగ్రహాలు ప్రతిష్ట



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** నాగుల విగ్రహాల ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు సోమవారం మండల కేంద్రంలోని ఒకటో వార్డు లోని పురాతన నాగుల గుట్ట లో నాగుల విగ్రహాల ప్రతిష్టను వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు.వేద పండితులు యజ్ఞ యాగాలు నిర్వహించి నాగుల విగ్రహ ప్రతిష్ట చేశారు.ఈ ప్రతిష్టకు గ్రామంలోని రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేశారు. సోమవారం మండలంలోని ఆయా జడ్పి ఉన్నత పాఠశాలలతో పాటు గౌతమ్ మోడల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఎస్ఏ 1,ప్రాజెక్టు వర్క్, నోటు పుస్తకాల వాటిపై 20 ఇంటర్నల్ మార్కుల పరిశీలన నిర్వహించారు.జిహెచ్ఎం మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఇంటర్నల్ మార్క్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ సుధాకర్ రెడ్డి, లక్ష్మీ కాంత్, శ్రీనివాసులు, హేమలత, విజయకుమార్, బాలస్వామి తోపాటు సిఆర్పి విజయసింహ పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్‌తో బాలుడు మృతి



**నర్వ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని సీపురం గ్రామంలో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం గీతమ్మ, లిక్కి ఆంజనేయులు రెండవ కుమారుడు గౌతమ్ 9సం..లు సొంత గ్రామంలో నాలుగవ తరగతి చదువుతున్న గౌతమ్ గత నాలుగు సంవత్సరాలుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ సోమవారం రోజు ఉదయం 9: గంటలకు మరణించడం జరిగింది. రోజు కూలి పని చేసుకుంటూ తల్లిదండ్రులు ఇప్పటివరకు హాస్పటల్లో 7 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టుకుని హైదరాబాద్ ఎం యన్ జే క్యాన్సర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేసిన ఫలితం లేకపోయింది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

### - ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మండలలోని సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పర్యటించారు మండల కేంద్రంలో మరియు నిజలపూర్, జానంపేట కొమిరెడ్డిపల్లి గ్రామాలలో మండల ముఖ్య నాయకుల ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తల సమక్షంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు మూసాపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీచేశారు అనంతరం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైన్స్ ఫైయిర్ రంగంలో విద్యార్థులు చాలా చక్కటి ప్రతిభ కనబరిచారు ఇలాంటి కొత్త టెక్నాలజీలతో విద్యార్థులు అవగాహన పొంది విద్యపై దృష్టిసారించాలని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యంపై ప్రత్యక్షత విభాగం ఏర్పాటు చేశారు విద్యను అభివృద్ధి కోసం ప్రభుత్వం పాఠశాలలను మోడల్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేసేందుకే అహర్నిశల్లా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు అన్ని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి పక్క గ్రామాల నుండి నడుచుకుంటూ వచ్చి విద్యా చదవడంపై విద్యార్థులు అలసిపోతున్నారని విద్యార్థుల కోసం ప్రభుత్వం సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసిందని తెలిపారు మండలంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్ చదువుకుంటున్న ఇతర గ్రామాల విద్యార్థులకు మొత్తం 128 సైకిలను అందించామని అన్నారు మూసాపేట హైస్కూల్ చాలా చరిత్ర గల్లా పాఠశాల అని ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు చాలామంది గొప్ప ఉద్యోగాలలో ఉండి పెద్ద జాబులు చేస్తున్నారని పాఠశాల చరిత్ర చెబుతుంది విద్యార్థులు కూడా పూర్వ విద్యార్థుల ఆదర్శంగా తీసుకొని మంచి ర్యాంకు సాధించి పాఠశాలను గ్రామాన్ని జిల్లా స్థాయిలో పేరు తెచ్చే విధంగా కష్టపడి చదవాలని అన్నారు పాఠశాలకు కావలసిన ల్యాబ్ మరియు ఫర్నిచర్ అన్ని సామాగ్రిని త్వరలోనే ఈ పాఠశాలకు అందిస్తానని హామీ ఇచ్చారు, జిల్లా టిఆర్పియూ అధ్యక్షులు గల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తాసిల్దార్ బ్రహ్మం గౌడ్, ఏఈ లక్ష్మణ్ గౌడ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ముసపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్, మజీ జెడ్పిటిసి బాల నరసింహులు, రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ భాగ్గి కృష్ణయ్య గ్రామ ఉపసర్పంచ తాజోదిన్, మండలయూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, జానంపేట అధ్యక్షులు బి వెంకటేష్, ఎన్ తిరుపతయ్య గౌడ్, చక్రాపూర్ లక్ష్మీనారాయణ, కండక్టర్ నారాయణ, అచ్చాయిపల్లి నాగన్న, ఖాదర్, తుంకిల్ పూర్ సంపత్ గౌడ్. పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

### - బిజెపికి సంపూర్ణ మద్దత్తు ఇవ్వండి-మరోసారి మోడీని ప్రధానిని చేయండి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణమ్మ యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్‌మేజర్ న్యూస్ :** బిజెపి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ప్రారంభమయ్యే కృష్ణమ్మ యాత్రపోస్టర్‌ను సోమవరం విడుదల చేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణమ్మ యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి , పద్మజా రెడ్డి, బాలరాజు, మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ పార్లమెంట్‌లయాత్ర మఖ్తల్ నుండి ప్రారంభమవుతుందని అన్నారు. యాత్ర లో భాగంగా ప్రజల్లోకి వెళ్తామని, నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాలు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ పార్లమెంట్‌లకు నీటి విషయంలో జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామని అన్నారు. అదేవిదంగా ఈ ప్రభుత్వం యొక్క ఆరు గ్యారంటీ లు మాత్రమే కాకుండా ఎన్నో హామీలు ఇచ్చారని అవి నెరవేర్చాలని అన్నారు. యాత్రలో భాగంగా రైతులను, చేనేత కార్మికులను మరియు వివిధ వర్గాల ప్రజలను కలుసుకుంటూ పోతామని మరియు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం మోడీ పథకాలను ప్రజలకు తెలియనివ్వడం లేదని, మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తామని మరోసారి కేంద్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా ముందుకు సాగుతామని అన్నారు. విజయ సంకల్ప యాత్ర లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.

## లక్ష్యంతో చదివితే వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమే : నోడల్ అధికారి రాములు దయాల్




**ఐజ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను లక్ష్యంతో చదివేలా ప్రోత్సహిస్తే వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమేనని మండల నోడల్ అధికారి రాములు దయాల్ పేర్కొన్నారు. సోమవారం అయిజ మండల పరిధిలోని యాపదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతూ మండల స్థాయిలో గర్వించదగిన జిపిఏ పాయింట్లు సాధించాలని అన్నారు. అనంతరం 2015-2016 పూర్వపు విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించినందుకు గాను లింగన్న, రామచంద్రుడులను ఉపాధ్యాయులు,నోడల్ అధికారి సన్మానించారు. ఈ కార్యక్రములో ఉపాధ్యాయులు ఆర్.ఫకీర్ లింగా రెడ్డి,సురేష్,బాబు, ప్రభాకర్,సా జిదా బేగం, కృష్ణ, శివయ్య, హలిష్, ఆనంద్ రాజ్, సద్దాం, హుసేన్ భీముడు రాకే పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి - సైకోతెరపిస్ట్ విష్ణు ప్రియ



**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి వి సైకో తెరపిస్ట్ విష్ణు ప్రియ సోమవారం బ్రైట్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. విష్ణు ప్రియ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు రాయడానికి ముందు పరీక్ష అంటే భయాన్ని మొదటగా తొలగించుకోవాలి అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి అన్నారు. పుస్తక పఠనం చేయడం ద్వారా మంచి మార్కులు సంపాదించవచ్చు అన్నారు. శ్రమ, పట్టుదల,ఓర్పుతో సత్ఫలితాలు సాధించవచ్చు అన్నారు. మార్పుతో మార్కులు వస్తాయి కానీ, మార్కులతో మార్పు రాదు అన్నారు. 100 సార్లు చదివిన ఒకసారి రాయడానికి ప్రయత్నించాలి అన్నారు. ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి ఉపాధ్యాయులతో అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం చేశాక పునస్మరణ తప్పనిసరిగా చేయాల న్నారు. విద్యార్థులు ఎప్పుడు పాజిటివ్ మైండ్ సెట్ తో ఉండాలన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్, లాప్టాప్ ఎక్కువగా వాడరాదని సూచించారు. చదివింది ఎలా గుర్తుంచుకోవాలి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి తగిన సూచనలు సలహాలు విద్యార్థులకు తెలియజేశారు . విద్యార్థులు ప్రణాళిక పద్ధతితో చదివి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ ఓం ప్రకాష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికను సోమవారం మండల కేంద్రంలో అయ గ్రామాల పార్టీ యూత్ సమక్షం లో ఎన్నికను నిర్వహించారు యూత్ ప్రెసిడెంట్ గా మంగు శ్రీనివాసు కంసన్ పల్లి అదే విధంగా మండల బిసి సెల్ యూత్ ప్రెసిడెంట్ కొత్త మల్లె ఆంజనేయులు వత్తుగుండ్ల ఎస్సీ సెల్ యూత్ ప్రెసిడెంట్ ధర్మేంద్ర వత్తుగుండ్ల, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రామ్ సింగ్ తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేతవత్ సక్రియ నాయక్ కూతురి ఎంగేజ్మెంట్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్అక్తర్ నవాబ్ పెట్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య నవాజ్ రెడ్డి నిల్యానాయక్ మహమ్మద్ ఖాజామైనొద్దీన్ శ్రీహరి భాస్కర్ నాయక్ వెంకట్ రాజు శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి : ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఫిర్యాదుదారులు ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 10 ఫిర్యాదులు, పరస్పర గొడవలు 01, భార్యాభర్తల ఫిర్యాదులు 02, భూ తగాదా ఫిర్యాదులు 07 అందాయని తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని బింపూర్ గ్రామానికి చెందిన బింసేన్(19) గత కొన్ని నెలల నుండి కడుపు నొప్పితో మహబూబ్ నగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేపించి నప్పట్టికి అనారోగ్యంతో బాధపడుతూ.ఆదివారం రోజు ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఊరి వేసుకున్నాడు అనీ మృతుడి అన్న ఖానగడ్డ శ్రవణ్ కుమార్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాం లాల్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఈసీ మెంబర్ గా సురేందర్ బాబు



**పాలమూరు మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా మహబూబ్ నగర్ కు చెందిన సీనియర్ క్రీడాకారుడు కె.సురేందర్ బాబు ఎన్నికయ్యారు. గద్వాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో సురేందర్ బాబును ఈసీ మెంబర్ గా ఎన్నిక చేస్తూ నియామకపత్రం అందజేశారు. సురేందర్ బాబు ప్రస్తుతం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. సోమవారం సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా నాలుగేళ్లపాటు అవకాశం కల్పించిన నూతన రాష్ట్ర అధ్యక్షులు ముత్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో తైక్వాండో క్రీడను క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేస్తామని, నైపుణ్యంగల క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. సురేందర్ బాబు ఎంపికపై జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర తైక్వాండో ఉపాధ్యక్షుడిగా మాస్టర్ జి. ప్రభాకర్ గౌడ్ ఎన్నిక




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల్ లో నూతన కార్యవర్గానికి ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శరత్ చంద్ర, తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి ఎన్నికలకు అబ్జర్వర్ గా ఏ.అచ్యుత్ రెడ్డి నిర్వహించారు. ఈ ఎన్నికలలో వనపర్తి జిల్లాకు చెందిన తైక్వాండో మాస్టర్ జి. ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర తైక్వాండో ఉప అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర తైక్వాండో ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు స్వామి, మురారి, వెంకటేశ్, రవి, మహేష్, శేఖర్, సవీద్, జిల్లా ప్రజలు అభినందించారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని కేతేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య పరీక్షలు చేపట్టారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఐరన్ ఫోలిక్, విటమిన్-సి మాత్రలను పంపిణీ చేశారు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి డాక్టర్ హరీష్ వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉమ, స్వప్న, రాంచందర్, శ్రీలక్ష్మి సంధ్య ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డిపల్లిలో నర్సరీ పరిశీలన



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ పరిశీలించారు, వేసవి ఎండలో ప్రారంభం అవుతున్న దృశ్య నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే నీరు పట్టాలని సూచించారు, అనంతరం గ్రామంలోని పరిసరాలను పరిశీలించిన ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక అధికారి లక్ష్మణ్ నాయక్ ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభం అవుతున్న దృశ్య గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



**లింగాల, మేజర్ న్యూస్:** వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు అప్పాయి పల్లి గ్రామ ప్రత్యేక అధికారి ఏఈ రవికుమార్ తెలిపారు. సోమవారం అప్పాయి పల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు తాగునీటి ఎద్దడి నివారణలో భాగంగా త్రీఫేస్ మోటార్ బిగించారు. ప్రజల దాహార్తించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు బస్సులు: డిపో మేనేజర్ మంజుల

**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నేటి నుంచి మేడారం జాతరకు బస్సులు నడుపుతున్నామని గద్వాల డిపో మేనేజర్ మంజుల అన్నారు.గద్వాల్ డిపో నుంచి 39 బస్సులు, 176 మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీలో రాష్ట్ర మహా కుంభమేళా మేడారం జాతరకు వెళ్తున్నందున ప్రయాణికులు నేటి నుంచి అర్థం చేసుకొని సహకరించాలని డిపో మేనేజర్ కోరారు.నేటి నుంచి 25వ తారీకు వరకు వారం రోజుల పాటు డిపో పరిధిలోని కేవలం 40 బస్సులు మాత్రమే నడుస్తాయని అన్నారు. బస్సులు, సిబ్బంది, కొరత ఉండడంవల్ల కలిగే అసౌకర్యాన్ని ప్రయాణికులు అర్థం చేసుకోవాలని గద్వాల్ డిపో మేనేజర్ మంజుల విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



**నర్వ మేజర్న్యూస్:** సోమవారంరోజు మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని ఘనంగా సన్మానించడం జరిగింది. నర్వ మండల సమస్యల గురించి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడినందుకు ముఖ్యంగా విద్య విలువ తెలిసిన వ్యక్తిగా ఇంటర్ కళాశాల గురించి చర్చించినందుకు అభినందనలు తెలిపిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బలరాం గౌడ్, అజిత్ రెడ్డి, మల్లేష్, జనార్దన్ రెడ్డి, జాబర్ మరియు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది.

## అయిజ మండల నూతన తహసీల్దార్గా జ్యోతి



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంనకు నూతన తహసిల్దారుగా ఎన్ జ్యోతి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ ఐజ మండలం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అతిపెద్ద మండలముగా పేరుంది ఇక్కడ జనాభా కూడా అంతలా ఉందని తెలుసుకున్నాను ఇలాంటి మండలంకు సేవ చేయడానికి అవకాశం వచ్చినందుకు గర్వంగా భావిస్తున్నారని మండల ప్రజలందరూ అన్ని విధాలుగా సహకరించి ఐజ మండలమును అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తోడు రావాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తాసిల్దార్ కు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

### - మూడు తులాల బంగారు, రూ.4.50 మాయం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీ లో నివసిస్తున్న ఉప్పరి శ్రీనివాస్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో మూడు తులాల బంగారు నగలు, రూ. 4. 50 లక్షల నగదు మాయం అయినట్లు బాధితులు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన ఉప్పరి శ్రీనివాసులు మిర్చి వ్యాపారి కావడంతో ఆదివారం ఇంటికి తాళాలు వేసి మిర్చి విక్రయించడానికి గుంటూరుకు వెళ్లాడు. సోమవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగలకొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. దీంతో బీరువాలో పెట్టిన రూ. 4. 50లక్షల నగదు, 3 తులాల బంగారు ఆభరణాలు చోరీ జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన శకుంతల 34 ఏళ్ల మహిళ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గోపాల్పేటకు చెందిన శకుంతలను నంద్యాల జిల్లా పాణ్యం మండలం తిమ్మరాజు పల్లె గ్రామానికి దాదాపు 14 సంవత్సరాల కింద వివాహం జరిగింది వీరికి ఇద్దరు పిల్లలు అయితే తిమ్మరాజు పల్లి నుంచి దాదాపు నాలుగు సంవత్సరాల నుండి గోపాలపేట లో సంసారం కొనసాగిస్తున్నారు అయితే కుటుంబ తగాదా వల్ల ఫిబ్రవరి 13 తేదీ రోజు రాత్రి సూపర్ వాష మాల్ అనే మందు తాగి తన భర్తకు చెప్పకుండా పడుకున్నది మధ్య రాత్రి ఎదలో ఆయాసం రావడంతో తన భర్తకు విషయాన్ని చెప్పగా ఆమెను వనపర్తి ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుంచి మహబూబ్నగర్ తరలించగా పరిస్థితి విషమించడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆదివారం రోజు రాత్రి మృతి చెందిందని దరఖాస్తు లాగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాకు నూతనంగా వచ్చిన రవాణా అధికారి మానస సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పలు అంశాలపై చర్చించుకున్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో ఆరెకటక సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నూతన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, హనుమంతు రెడ్డి, కురుమన్న, జిల్లా ఆరెకటక సంఘం అధ్యక్షుడు, %డ% ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు కార్యకర్తలు ఆరెకటక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శివాజీ సమజ స్వాప్నికుడు : ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి**

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ సమసమాజ స్వాప్నికుడు మొఘల్ సామ్రాజ్యాన్ని ఓడించన వీరుడు అని మరాఠా సామ్రాజ్యం ఏర్పాటు చేసిన వీరుడు అని మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. యుద్ధంలోను గెలుపును తప్ప ఓటమిని ఎరుగని మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి, హైందవ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు, సర్వ మానవాళికి దిక్సూచి ఛత్రపతి శివాజీ అని అన్నారు.

**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో సోమవారం ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వడ్డేపల్లి మండల విశ్వ హిందు పరిషత్ కార్యదర్శి, గో ప్రచారక్ సమితి అధ్యక్షులు గాయత్రి శ్రీనివాసులు, విహెచ్‌పి కోశాధికారి జీతూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలోని అందరూ తప్పకుండా శివాజీ లాంటి స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన అన్నారు. అనంతరం సంఘం అధ్యక్షుడు కటిక సైదులు ఆద్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టారు. కటిక సంఘం సభ్యులు లక్ష్మోజీరావు, గోకారి, కృష్ణా జి, రామోజీరావు, వెంకోజి, హనుమంతు, రాముడు, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రము తోపాటు అయ గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కొన్ని గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ర్యాలీ రోడ్ షో తో డీజే లతో ఊరేగింపు నిర్వహించారు కార్యక్రమంలో ఛత్రపతి యూత్ నాయకులు పాల్గొన్నారు.

**సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు**

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు చిగుళ్లపల్లి నరసింహులు మాట్లాడుతూ చిత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యాన్ని ఓడించన వీరుడు అని మరాఠా సామ్రాజ్యం ఏర్పాటు చేసిన వీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు పి. చంద్రశేఖర్, శివస్వామి .బచ్చు అనంతయ్య, సుధాకర్, శ్యామలమ్మ, విజయకుమార్, గొల్ల అచ్చయ్య.రామచంద్రయ్య తదితరులు హాజరైనారు.

**హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు**

**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** ఎర్రవల్లి మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రధాన కూడలిలో శివాజీ చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమంనిర్వహించారు హనుమాన్ యూత్ సభ్యులు జమ్మన. టి రవి. నాగరాజు. రఘు సాగర్.కృష్ణ సాగర్. యుగంధర్ సాగర్. నరసింహ. పరశు రాముడు.రాజేష్. నారాయణ. యూత్ సభ్యులు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలకేంద్రముతోపాటు అయ గ్రామాలలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కొన్ని గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ర్యాలీ రోడ్‌షోతో డీజేలతో ఊరేగింపు నిర్వహించారు కార్యక్రమంలో ఛత్రపతి యూత్ నాయకులు పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని సోమవారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా మండలంలోని మండల నాయకులు యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ వివిధ పుర వీధుల గుండా బైక్ ర్యాలీతో తిరుగుతూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మండల నాయకులు యువ నాయకులు వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో సోమవారం ఛత్రపతి శివాజీ 394 జయంతి వేడుకలను పురస్కరించుకుని గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా పురవీధుల్ల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఖాన్ దొడ్డి లో సామ్రాట్ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ సామ్రాట్ ఛత్రపతి శివాజీ ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకై ,ధర్మ రక్షణకై ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, తిప్పయ్య , అశోక్, శేఖర్, ఆంజనేయులు, యువకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో చత్రపతి మహారాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకటరమణమ్మ మాట్లాడుతూ హిందూ సమాజం విదేశీ దాడులతో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి అంధకారంలో ఉన్న సమయంలో వెలుగురేఖై హిందూ సమాజానికి దారి చూపి హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి హిందూ స్వరాజ్యాన్ని పున:ప్రతిష్ట చేసి హిందూ పద బాద్షా చత్రపతి శివాజీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో లక్ష్మోజీ, చిన్నరెడ్డి, డేగ శేఖర్, దినేష్ రెడ్డి,మోహన్ సార్, బండారి వెంకటేష్, ఆర్టీసీ ఆంజనేయులు, కటిక శ్రీనివాస్, నర్సోజి, నాగోజి, రాజ్ కుమార్, మనీ,శివ, వినోద్,రమేష్,గౌరీ శంకర్,ఆంజనేయులు. రాము పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. జయంతి ఉత్సవాలు గ్రామ పెద్దలు నాయకులు విద్యార్థులు అందరూ కలిసి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పయనించకుండా మహనీయుల ఆశయాలను, ఆలోచన విధానాలను అనుసరిస్తూ మంచి మార్గంలో వెళుతూ ప్రయోజకులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి లక్ష్మీ రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నడిపి కురుమూర్తి గౌడ్, దాసరి ఆంజనేయులు, పూజారి కురుమూర్తి గౌడ్, వాసు, మరియు గ్రామస్తులు యూత్ పాల్గొన్నారు.



























**తెలకపల్లి మేజర్ న్యూస :** చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ శివ ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర మర్చిపోలేనటువంటి వ్యక్తి శివాజీ మహారాజ్ అని ఆయన చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, రామస్వామి ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ మహరాజ్ చేసిన సేవలను మాజీ సర్పంచులు దండోత్కర్ అనిత, మ్యాకల శ్రీనివాసులు కొనియాడారు. సోమవారం మండలంలోని ఊర్కొండపేట లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కృషిని కొనియాడుతూ శివాజీ ఆశయ సాధనలో భాగస్వాములము అవుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు రామాంజనేయులు గౌడ్ కార్యనిర్వాహక అధ్యక్షులు రేపని శ్రీనివాస్ నాయకులు నాగోజి, శ్రీనివాసులు, సిద్దు, అజహర్, ప్రవీణ్ రెడ్డి, జహీర్, అంజిరెడ్డి, అరవింద్ గౌడ్, రాజేందర్, హనుమంతు, మల్లేష్, నరేందర్, శివ తదితరులు ఉన్నారు.

**ఛత్రపతి శివాజీ స్ఫూర్తి తో ఘనంగా రక్తదాన శిభిరం**

మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ : మహమ్మదాబాద్ మండల పరిధిలో మంగం పేట్ గ్రామంలో శివాజీ జయంతి సందర్భంగా పాలమూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మంగం పేట్ గ్రామ యూవకులు ముందుకు వచ్చి నిర్వహించారు తిరుమలేష్ యాదవ్ మాట్లాడుతూ మొదటి సారి ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో నిర్వహించడం. సంతోషంగా ఉందని అన్నారు దాతలు.. రాఘవేందర్. శ్రీను.రాజు. తిరుమలేష్. తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ముందు హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, పాకనాటి కృష్ణ, నాయకులు చెన్న రాములు, ఉంగ్లం తిరుమల్, ఎల్ఐసి కృష్ణ, పరంజ్యోతి, గులాం ఖాదర్ ఖాన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం గిరి, ఎర్ర శ్రీనివాసులు, జానంపెట శ్రీను, జగదాంబ యూత్ సభ్యులు వినోద్ గౌడ్, నందిమల్ల సుబ్బు, గణేష్ గౌడ్, రాహుల్, పిట్టల వంశీకృష్ణ, శివగౌడ్, చీర్ల రాజేందర్, శివ సాగర్ పాల్గొన్నారు.

పెరుమాళ్ళ శ్రీనివాస్, విద్యార్థులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**మక్తల్, మేజర్ న్యూస్:** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయ ప్రగణం లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడుతూ చత్రపతి శివాజీ విదేశీ దురాక్రమదారుల తో ఎన్నో యుద్ధాలు చేసి భారతదేశ మహిళలను ప్రజలను కాపాడి హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు అలాగే అఖండ భారతంలో ఎన్నో రాజ్యాలు మొగలులా ఆధీనంలో ఉండి హిందువులను ఎంతో హింసిస్తుంటే శివాజీ వారందరినీ ఓడించి వారి రాక్షస పాలనంతమందించి అఖండ భరత్ ను సుసాధ్యం చేసిన వీరుడ అని కొనియాడారు అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలకు పాలు. పండ్లు.బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సహ ప్రముక్ రమేష్, గుంతలీ నీలప్ప. కర్రెము కృష్ణ వాకిటి అశోక్. శ్రీనివాసులు, వి. హెచ్.పి పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న,వి. హెచ్.పి ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్, పట్టణ ప్రముఖ్ మూర్తి, సహ ప్రముఖ్ రామాంజనేయులు, నాగరాజ్,దంతనూరు శ్రీను,అక్షయ్,ఆనంద్,

## ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

### - కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** 1 ఏప్రిల్ 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లాకలెక్టర్తేజస్నంద లాల్ పవార్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్లకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రచురించి అన్ని పోలింగ్ స్టేషన్లు, రాజకీయ పార్టీలకు పంపించడం జరిగిందన్నారు. ఓటర్లు జాబితాను పరిశీలించుకొని తమ పేరు ఉందా లేదా ఏదైనా తప్పులు ఉన్నాయా పరిశీలించుకోవాలి అన్నారు. వనపర్తి జిల్లాలో తుది ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత ఇప్పటి వరకు 4431 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ఫారం 6,7,8 ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటికే ఈ.వి.యం మొదటిస్థాయి పరిశీలన పూర్తి చేసుకోవడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వంసిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్ న్యూస్:** సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు తన వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో మక్తల్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. మక్తల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా...పది విద్యార్థులకు వంశీచందర్ రెడ్డి తన వంతు సాయం అందిస్తున్నారని, విద్యార్థులు పరీక్షల్లో రాణించాలని సూచించారు. పది గ్రేడ్ పాయింట్లు తెచ్చుకున్న విద్యార్థులకు వంశీ చందర్ రెడ్డి పారితోషికం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రవి కుమార్, అబ్రోజ్, ఫయాజ్ , కల్లూరి గోవర్దన్ ,గుంతలి రవి, హాషముద్దీన్, నర్సింహా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు



**గద్వాల మేజర్న్యూస్:** శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఐదవ శక్తిపీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయాలలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం షాహి ఫైల్వాన్ దుర్గా సందర్శించి చద్దర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత, జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, జిల్లా ఎస్పీ రితిరాజ్, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 21న కొస్గిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు గల కాలేజీ గ్రౌండ్ స్థలాన్ని పరిశీలించారు. అదే స్థలంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని అందుకు అవసరమైన శిలా ఫలకాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడే స్టాల్స్ ఏర్పాటు పై డి ఆర్ డి ఏ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల అనంతరం మహిళా స్వశక్తి సంఘాలతో నిర్వహించే సమావేశానికి అనువైన వేదికను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కోస్గి తహసిల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రోటోకాల్ పై రెవెన్యూ, ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా క్షుణ్ణంగా పరిశీలించి శిలా ఫలకాలను ప్రాధాన్యత క్రమంలో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శిలాఫలకాలపై ఒకే రకమైన ఫా%శీ%డ్స్ అక్షరాలుఉండేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు కేవలం ఒకేరోజు సమయం ఉన్నందున మైదానంలో వేదిక, శిలాఫలకాలు, స్టాల్స్ పనులను వేగంగా చేయాలని సూచించారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం గోపాన్ పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సోమవారం నాడు ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జీఎం అర్ మధుసూదన్ రెడ్డి హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి. పూలమాల. వేసి. ఘనంగా విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు అనంతరం అడుగుల భజన చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమం లో. గోవన్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పకీరన్న. దేవరకద్ర మండల అధ్యక్షులు అంజలి రెడ్డి కౌకుంట్ల మండల అధ్యక్షులు. రాఘవేందర్ రెడ్డి. జీకే అర్ ఫౌండేషన్ నాయకులు రాజశేఖర్ .గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

**ఐజ మేజర్ న్యూస్ :** నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయుటలో భాగంగా నేడు అయిజ మండల పరిధిలోని, 33/11%ఖు% ఉత్తనూరు సబ్స్టేషన్ నందు మైంటెనెన్సు /మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. కావున నేడు ఉదయం 08:00 %శీ% 10:00 గంటల వరకు, ఉతనూరు సబ్స్టేషన్ పరిధిలోని ఉత్తనూర్ , సంకాపురమ్, ఈడిగోనిపల్లి %ఁ% భూంపురం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. కావున వినియోగదారుల అందరూ సహకరించగలరని కోరుతున్నాం. విద్యుత్ అధికారి ఎన్ గోవిందు ఏడిఈ తెలియపరిచారు.

## పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలి

### - కార్యకర్తల సమావేశంలోఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**వంగూరు మేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీనాయకులు కార్యకర్తలు విభేదాలు లేకుండా సమన్వయంతో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే రెండు హామీలను అమలుపరిచిందని మరో రెండు హామీలు త్వరలోనే అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారెంటీ హామీలను 100 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ధీమా వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలుపరచలేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు అడిగే హక్కుస్వేచ్ఛ లేకున్నదని ఆరోపించారు. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు.అనంతరం మండల పరిధిలోని వెనమల పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజతో పాటు మంచినీటి బోరును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి యాదగిరిరావు ఎంపిటిసి రమేష్ గౌడ్ శంకర్ యాదవ్ పరశురాములు క్యామ మల్లయ్య వెంకట్ రెడ్డి మధుకర్ రెడ్డి సుధాకర్ రావు తిరుమలయ్య జంగయ్య గడ్డం చిన్నయ్య కడారి వెంకటయ్య గోపాల్ రెడ్డి వెంకటేశ్వరరావు బుచ్చిరెడ్డి జనార్ధన్ పాండు తిరుపతి రెడ్డిదొడ్డి విష్ణు షేర్ ఖాన్ గఫూర్ పోల్కంపల్లి శీను గువ్వ శివ శంకర్ రామస్వామి గువ్వ శ్రీశైలం పిట్టల రమేష్ సత్తయ్య రఫీ మల్లేష్ సలేశ్వరం చందు యాదవ్ ఖయ్యూం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903